బ్యాంకుల్లో దళారీ వ్యవస్థను అరికట్టాలి

నార్నూర్,జూలై18 :మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దళారి వ్యవస్థను అరికట్టాలని జై భవాని రైతు సంఘం డైరెక్టర్ మడావి జగ్‌నాథ్ అన్నారు. గురువారం మండలంలోని ఖైరదట్వా గ్రామంలో సమావేశమయ్యారు. బ్యాంకుల్లో ఖాతాదారుల పనులు చేయకుండా అధికారులు దళారులకే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రుణమాఫీపై రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం అధ్యక్షుడు పెందోర్ కృష్ణ, రాయి సెంటర్ సార్‌మెడి మడావి తుకారాం, మడావి నారంజీ పటేల్, కుమ్రం చత్రుషావ్, మడావి జైవంత్ తదితరులున్నారు.

హీరాపూర్‌లో వైద్య శిబిరం

నార్నూర్, జూలై 18: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల శుభ్రత పాటించాలని గాదిగూడ ఆరోగ్య విస్తరణ అధికారి పవార్ రవీందర్ సూచించారు. గురువారం గాదిగూడ మండలం హిరాపూర్‌లో వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు అందించారు. రక్త నమూనాలు సేకరించారు. ఇక్కడ హెల్త్ అసిస్టెంట్ బాపురావ్, ఆశ కార్యకర్త పూసం జంగుబాయి, అంగన్‌వాడీ టీచర్ ఆత్రం లింగుబాయి ఉన్నారు.

గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు కౌన్సెలింగ్

నిర్మల్ చైన్‌గేట్, జూలై,18: ఐసీడీఎస్ శాఖలో గురువారం నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. నిర్మల్ కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గ్రేడ్ 1 సూపర్‌వైజర్లకు ఆన్‌లైన్‌లో సీనియార్టీ జాబితా ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖాధికారి నాగమణి, కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సూపర్‌వైజర్లు ఉన్నారు.

లక్ష్యంతో చదవాలి

భైంసా, జూలై, 18 : లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టంతో పాటు ఇష్టంగా చదవాలని ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఇందులో ప్రిన్సిపల్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- 6 గ్యారెంటీల్లో ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ • కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి, జూలై 18 :ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరచి ప్రజల ఉసురు పోసుకుంటుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండలంలోని బండల్ నాగాపూర్‌లో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి పేదలను ఇబ్బందులకు గురి చేస్తుందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ.2500 అందిస్తామని మరిచిపోయారని గుర్తు చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకుని అర్హులైన లబ్ధిదారులకు 6 గ్యారెంటీల్లో ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. అనంతరం పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, తహసీల్దార్ లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు వెంకన్న, అండె అశోక్, బీఆర్ఎస్ నాయకులు కౌడాల మహేందర్, కీర్తి అరుణ్ కుమార్, ఉత్తం, సురేశ్, నాగరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన ఎల్మా రజనీకాంత్ రెడ్డి తండ్రి ఇటీవలే మృతి చెందారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, మాజీ వైస్ ఎంపీపీ రఘు, గోవర్ధన్ రెడ్డి, తోట వెంకటేశ్, యువ నాయకులు అభిరాం రెడ్డి, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోథ్, జూలై 18 : మండలంలోని అందుర్, దేవన్నపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.86 వేల విలువ గల చెక్కులను గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, బి.శ్రీధర్ రెడ్డి, సురేశ్, సోమన్న, మడావి రామారావ్, గులాబ్ సింగ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

• నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ అర్బన్, జూలై 18 : సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో నిర్వహించిన సెట్ కాన్ఫరెన్స్ అనంతరం పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు అక్రమ వ్యాపారాలు జరుగకుండా నిఘాను పటిష్టం చేయాలని జిల్లాలో రోడ్డు ప్రమదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదలు వచ్చినప్పుడు వాగులు, చెరువులు, బ్రిడ్జిల వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.

రుణమాఫీ పేరుతో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయద్దు

రైతు రుణమాఫీ అంటూ వచ్చే అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయవద్దని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్రభుత్వం ఏదైన సంక్షేమ కార్యక్రమం ప్రారంభించిన పుడు సైబర్ నేరగాళ్ళు ఆర్థిక మోసాలకు పాల్పడుతారని గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు.

పంట రుణమాఫీపై సంబురాలు

సీఎం చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

'నమస్తే' నెట్‌వర్క్, జూలై 18 : పంట రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు గురువారం సంబురాలు నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాలతో పాటు పలు నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలు, రైతు వేదికల్లో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఎడ్లబండ్లతో ర్యాలీలు తీశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో రైతు వేదికల్లో పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఉట్నూర్, జూలై 18 :ఉట్నూర్‌లోని ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ గురువారం పాలాభిషేకం చేశారు. ఖానాపూర్ నియోజక వర్గంలో 11,940 రైతులకు 68 కోట్లు మొదటి విడుతలో రుణమాఫీ అయినట్లు తెలిపారు. అనంతరం ఉట్నూర్ ఐబీ చౌరస్తా నుంచి పట్టణంలో సుమారు 40 ఎండ్లబండ్లతో ర్యాలీ తీశారు.

సోన్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలవాలి

భైంసా : మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

బాసర ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఏఈవో

భైంసా, జూలై 18: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని గోశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీ. గంగాధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆలయంలో మొక్కలు నాటిన ఏఈవో

బాసర, జూలై 18 : మండల కేంద్రంలోని సరస్వతీ అమ్మవారి ఆలయంలో గురువారం ఏఈవో విజయరామారావు మొక్కలు నాటారు. వనమహోత్సవంలో భాగంగా నిర్మల్ కలెక్టర్ ఆదేశాల మేరకు దేవస్థానంలో కార్యాలయ సిబ్బంది, వైదిక బృందంతో కలిసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కుంటాల పోలీస్ స్టేషన్‌లో..

కుంటాల, జూలై, 18 : కుంటాల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఎస్ఐ రజనీకాంత్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు దేవ్‌రావ్, రాందాస్, పంచాయతీ కార్యదర్శి రాజాబాపు, సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్ లేనిది వాహనాలను డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ రజనీకాంత్ అన్నారు. కుంటాల బస్టాండ్ ఏరియాలో గురువారం డ్రగ్స్ వాడకం, సీసీటీవీల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, మైనర్ డ్రైవింగ్ లాంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు దేవ్‌రావు, రాందాస్, సిబ్బంది ఉన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ నగేశ్

ఎంపీ నగేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, జూలై 18 : నిర్మల్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ నగేశ్ అన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత తొలిసారిగా నిర్మల్‌కు వచ్చిన ఎంపీకి బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ మెజార్టీతో తనను గెలిపించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, మెడిసెమ్మ రాజు, శ్రావణ్ రెడ్డి తదితరులున్నారు.

జిల్లా నాయకుడికి పరామర్శ

బోథ్, జూలై 18 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు సత్య నారాయణ గౌడ్ కాలికి ఇటీవల గాయమైంది. గురువారం విషయం తెలుసుకున్న ఎంపీ గొడం నగేశ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, వామన్ పటేల్, రాజేశ్, శంకర్, అల్క గణేశ్, రాజేశ్వర్, నరేందర్, రాజేశ్వర్ రెడ్డి, కమల్ సింగ్, నరేందర్ రెడ్డి ఉన్నారు. మండలకేంద్రంలోని దోనే శంకర్ పంతులు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఎంపీ గొడం నగేశ్ వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పొచ్చెర గ్రామానికి చెమ్మెన రాజేందర్ కుమారుడు సాయి విద్యుత్ షాక్‌తగిలి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ బోరే రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు మైపాల్, జుగదిరావ్, నాయకులు షేకన్న, వెంకటేష్, అప్క కిషన్, రాజేశ్వర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో డీఎస్సీ వేయాలి

ఎదులాపురం, జూలై 18: రేషన్ కార్డుతో సంబంధం లేకుండా, పట్టా పాస్ బుక్ ఆధారంగా రైతు రుణమాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ జిల్లా కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో బండి దత్తాద్రి అధ్యక్షతన నిర్వహించారు. పట్టా పాస్ బుక్ ఉన్న అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసేలా జీవో సవరించాలన్నారు. పోడు రైతులకు హక్కుపత్రాల ఆధారంగా రుణమాఫీ, రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెగా డీఎస్సీతో ఆదివాసులకు అన్యాయం జరుగుతున్నదని, ఏజెన్సీ డీఎస్సీ వేయాలనారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు ,అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న ,ఆర్.మంజుల, ఆర్.సురేందర్, ఆత్రం కిష్టన్న నాయకులు లింగాల చిన్నన్న తదితరులు పాల్గొన్నారు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి

భైంసా, జూలై, 18: హైదరాబాద్‌లో రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి గుండేగాం గ్రామం యొక్క రిహబిలిటేషన్, ఇండ్ల యొక్క నష్టపరిహారం, పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు.

అధ్యాపకులను బదిలీ చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, జూలై,18: నూతనంగా రెగ్యులరైజ్ అయిన అధ్యాపకులను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సిరిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు డీ. నరహరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. ప్రసాద్‌కుమార్ ఉన్నారు.

'ఫోటో ఎక్స్ పో' పోస్టర్ విడుదల

నేరడిగొండ, జూలై 18 : మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్ పో పోస్టర్లను నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గురువారం విడుదల చేశారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ కేబీఆర్ కన్వర్షన్ హాలులో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జాదవ్ సంతోష్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సురేశ్, కోశాధికారి గుడిసె వినోద్, సంయుక్త కార్యదర్శి కాడవేని కృష్ణ, లకవతుల శేఖర్, ప్రవీణ్, మద్దెల సాయి, అనిల్, సాయిరాం, సందీప్, సాయికిరణ్, ఫోటోగ్రాఫర్ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు రాథోడ్ సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

బోథ్, జూలై 18 : ఫోటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలని బోథ్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కడేరుగుల గణేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు జుకుంట సదాశివ్, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ విజయ్, కోశాధికారి నోముల కుశాల్ రెడ్డి, సలహాదారులు అడెఉపు నరేశ్, రాజశేఖర్, పసుపుల సంతోష్, సీనియర్ ఫొటోగ్రాఫర్ బూస లక్ష్మణ్, నాంపల్లి మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఖానాపూర్ టౌన్, జూలై 18 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జడ్పీఎస్ఎస్(బాలికల) పాఠశాలను సందర్శించారు. పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు నిర్వహణ, మధ్యా హ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, తాగునీటి వసతులపై ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులున్నారు.

నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి

భైంసా, జూలై 18 : విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలని అల్ఫోర్స్ పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కు, ఎన్నికలు, నైతిక బాధ్యతలపై అవగాహన కల్పించేందుకే మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.

పిడుగులపై అవగాహన

బోథ్, జూలై 18 ఃసోనాలలో మహారాష్ట్ర నుంచి వచ్చిన వలస కూలీలకు గురువారం పిడుగులు పడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాశెట్టి రాజ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఆకాశం నల్లటి మబ్బులతో ఏర్పడినప్పుడు, ఎత్తైన ప్రాంతాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలపైన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్నప్పుడు పిడుగులు పడితే పాదాలపై కూర్చుని చెవులను గట్టిగా మూసుకోవాలని సూచించారు.

బీఎస్-6 వాహనాల నియంత్రణపై శిక్షణ

మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్

ఎదులాపురం, జూలై18: బస్సుల్లో వస్తున్న సాంకేతిక మార్పులపై ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణాలను అందిస్తున్నామని ఆర్ఎం సోలోమన్ అన్నారు. గురువారం డీఎం కార్యాలయంలో బీఎస్ 6 వాహనాల నియంత్రణ, డ్రైవింగ్ అంశాలపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. మారుతున్న సాంకేతికతను ఆర్టీసీ కూడా అందిపుచ్చుకుంటూ కొత్త బస్సులను అందుబాటులోకి తెస్తున్నదన్నారు. బస్సులు నడపడంపై అవగాహన కల్పిస్తూ సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానాలను చేర్చేలా శిక్షణను అందిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం కల్పన, ఆర్ఎం ఆఫీస్ ఎంఎఫ్‌సీ రాజేందర్, సెఫ్టీ వార్డెన్ విష్ణు, నిర్మల్, భైంసా, మంచిర్యాల, సేఫ్టి డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు అసదుల్లా, బర్కతుల్లా, సతయ్య తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు

ఎదులాపురం,జూలై18: మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా గురువారం ఉదయం నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టూ 163(భారతీయ నాగరిక్ సురక్ష సంహిత) సెక్షన్ అమలుచేశారు. కార్యాలయం సమీపంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి, దారిని మళ్లించారు. మున్సిపల్ ఉద్యోగులలతో పాటు కౌన్సిలర్ సభ్యులను మాత్రమే లోనికి అనుమతించారు. డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి బందోబస్తును పరిశీలించారు. వన్‌టౌన్ సీఐ కే.సత్యనారాయణ, టూటౌన్ సీఐ సీహెచ్ కరుణాకార్‌రావు ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

భైంసా డీఎంగా హరిప్రసాద్

భైంసా, జూలై 18 : భైంసా ఆర్టీసీ డీఎంగా గురువారం హరిప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. బోధన్ డిపో అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్‌గా చేసి ఉద్యోగోన్నతిపై భైంసా డిపో మేనేజర్‌గా వచ్చారు. ఇన్‌చార్జి డీఎం ప్రతిమారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

డబుల్ బెడ్రూంల తనిఖీ

భైంసా, జూలై 18 : పట్టణంలోని పార్డీ రహదారి బొర్ర గణపతి సమీపంలో డబుల్ బెడ్రూంలను గురువారం ఆర్డీవో కోమల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లకు అధికారులు డ్రా పద్ధతిలో అర్హులు గల 440 మందిని ఎంపిక చేశారు. ఇప్పటికీ ఇండ్లను కేటాయించకపోవడంతో లబ్ధిదారులు వాటిని ఆక్రమించారు. కొందరు అనర్హులు కూడా అక్కడే ఉండగా విషయం తెలుసుకున్న ఆర్డీవో అక్కడికి చేరుకొని ఇండ్లు ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి అక్కడి నుంచి పంపించారు. తొందర్లోనే అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందుతాయని అనర్హులకు కాదని తెలిపారు.

ఆశ కార్యకర్తల తరఫున పోరాడుతాం

• ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ఎమ్మెల్యే రామారావ్ పటేల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

భైంసా, జూలై, 18 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వారి తరపున పోరాటం చేస్తామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ఆశ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో తమ నిరసనల్లో భాగంగా ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా మాట్లాడారు. సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

నిర్మల్ ఎమ్మెల్యేకు ఆశ కార్యకర్తల వినతి

నిర్మల్ అర్బన్, జూలై 18 :ఆశ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశ వర్కర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఆశ కార్యకర్తలు ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

వినతి పత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి

ఎదులాపురం, జూలై18: మావల మండలంలోని కుమ్రం భీం కాలనీలో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు నివాసాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేశ్ అన్నారు. గురువారం టీజీఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆర్.చౌహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, సీఎండీ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

భైంసా, జూలై 18 : బీసీ కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను త్వరలోనే అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్, అవకాశం ఉన్న వారికి ఉద్యోగాలు, ప్రతి ఉద్యమకారునికీ రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు.

ఉమ్మడి సర్వీస్ నిబంధనలు సాధిస్తాం

• ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి



పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

భైంసా, జూలై, 18 : రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు ఉమ్మడి సర్వీసు నిబంధనలు త్వరలో సాధించి అర్హులైన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఎంఈవో, జేఎల్, డైట్ లెక్చరర్, డిప్యూటీ డీఈవో పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వంతో చర్చించామని ఎమ్మెల్సీ కే. రఘోత్తం రెడ